# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | JANUARY 2024 | NO. 02


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

యిర్మీయా 31 : 23-28

23. ఇశ్రాయేలు దేవుడును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు చెరలో నుండి నేను వారిని తిరిగి రప్పించిన తరువాత యూదా దేశములోను దాని పట్టణములలోను జనులు నీతిక్షేత్రమా, ప్రతిష్ఠిత పర్వతమా, యెహోవా నిన్ను ఆశీర్వదించునుగాక అను మాట ఇకను వాడుకొందురు.

24. అలసియున్న వారి ఆశను తృప్తిపరచుదును, కృశించిన వారినందరిని నింపుదును.

25. కావున సేద్యము చేయువారేమి, మందలతో తిరుగులాడువారేమి, యూదా వారందరును పట్టణస్థులందరును వారి దేశములో కాపురముందురు.

26. అంతలో నేను మేలుకొని ఆలోచింపగా నా నిద్ర బహు వినోద మాయెను

27. యెహోవా వాక్కు ఇదే ఇశ్రాయేలు క్షేత్రములోను యూదా క్షేత్రములోను నరబీజమును మృగబీజమును నేను చల్లు దినములు వచ్చుచున్నవి.

28. వారిని పెల్లగించుటకును విరుగగొట్టుటకును పడద్రోయుటకును నాశనము చేయుటకును హింసించుటకును నేనేలాగు కనిపెట్టియుంటినో ఆలాగే వారిని స్థాపించుటకును నాటుటకును కనిపెట్టియుందును, ఇదే యెహోవా వాక్కు.

## మీరు నా ఉపకారములచేత తృప్తిపొందుదురు! ప్రభువైన దేవుడు సెలవిచ్చుచున్నాడు- యిర్మీయా 31 : 14

## YOU SHALL BE SATISFIED WITH MY GOODNESS! says the Lord - Jeremiah 31:14.

2024వ సంవత్సరములో వారి జీవితములలో ఏమి సంభవింపబోవుచున్నదో తెలుసుకొనుటకు ఆసక్తిగా ఉన్న దేవుని పిల్లలతో ఆయన ఈ వర్తమానము ద్వార మాట్లాడుచున్నాడు. దయచేసి జాగ్రత్తగా చదువుకొనుము!



*Hon. Editor-in-Chief, Rev. Angeline Selvakumari*

మా ప్రతిధ్వనించుపిలుపుకుటుంబ సభ్యులందరికి చాలా సంతోషకరమైన మరియు ఆశీర్వాదకరమైన నూతన సంవత్సరపు శుభాకాంక్షలు!

మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు నిరంతరము మీరిచ్చుయుచున్న సహాయమును బట్టి మీకు ఎంతగానో వందనములు తెలియజేయుచున్నాము. ఆయన ఉపకారములను బట్టి కృతజ్ఞతను తెలియజేయుటకు మరొక సంవత్సరముతో దేవుడు మమ్ములను తన కృపతో ఆశీర్వదించాడు. మీ ఆసక్తికరమైన ప్రార్థనలు మరియు ప్రేమ పూర్వక కానుకలను బట్టి ప్రపంచములోని వేల మంది ప్రజలను చేరుటకు మేము సామర్థ్యులమైతిమి. మీ సహకారమునకై మేము ఎల్లప్పుడు మీకు కృతజ్ఞులమైయున్నాము. ప్రపంచమునకు సువార్తయొక్క నిరీక్షణను ప్రకటించుటలో మీ కన్నీటి ప్రార్థనలు మరియు మీరు గడుపుచున్న సమయమును బట్టి దేవుడు మిమ్ములను మాత్రమే కాదు మీ రాబోవు తరమువారిని కూడ నిశ్చయముగా ఆశీర్వదించును.

తరువాయి భాగము 3వ పేజిలో



ప్రతిధ్వనించు పిలుపు

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

**ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు**


**ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.**

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*

REACHING NATIONS





## సంవత్సరమును నీ దయాకిరీటము ధరింపజేసియున్నావు,......

**కీర్తనలు 65 : 11**

ప్రభువునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక- 1 పేతురు 1 : 2

ఈ సంపాదకీయ ప్రత్యేక భాగమును వ్రాయుటకు నాకు అవకాశమును దయచేసిన దేవునికి నేను కృతజ్ఞుడనై-యున్నాను. నా తండ్రి, పాస్టర్. శ్యామ్ సెల్వ రాజ్, ప్రయాణము మరియు ఇతర పరిచర్యల విధులతో తీరిక లేకుండ ఉన్నాడు, కాబట్టి నా తండ్రి ఈ పనిని నాకు అప్పగించాడు. గడచిన అనేక దశాబ్ధములుగా మీరు మా పట్ల చూపుచున్న ప్రేమ మరియు మాతో మీరు కలిగియున్న భాగస్వామ్యమును నేను ఎంతగానో మెచ్చుకొనుచున్నాను.



*Pr. Alex Samson Sam*
*Managing Editor*

2023వ సంవత్సరము డిశంబర్ మాసములో, సువార్తను వినని అనేకులను చేరి సువార్తను ప్రకటించుటకు ఎన్నో అవకాశములు కల్పించి ప్రభువు మమ్ములను ఆశీర్వ-దించాడు. మా నూతన సంవత్సర కార్యక్రమములు దేవుని ఆశీర్వాదములతో నిండిపోయాయి. మీకు మరియు మీ కుటుంబమునకు ఇంకా ఫలవంతమైన ఆశీర్వాదములు ఈ 2024వ సంవత్సరము తీసుకొని వస్తుందని మేము నిశ్చయతను కలిగియున్నాము.

మేము మీకొరకు నిరంతరము ప్రార్థించుచున్నాము మరియు మా అనుదిన ధ్యానములను మా ప్రతిధ్వనించు యూట్యూబ్ ఛానెల్‌నందు ఇంగ్లీషు, తమిళ్, హిందీ మరియు తెలుగు భాషలలో పంచుకొనుచున్నాము. అదనముగా, మేము ఇతర భాషలలో కూడ దేవుని వాక్యమును విస్తరింపజేయాలని కోరుకొనుచున్నాము. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు విస్తరించుటకొరకై మీరు ఆసక్తితో ప్రార్థనలు చేయాలని మేము వేడుకొనుచున్నాము.



*Nehemiah Bible College Key Leaders*

ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకొరకు మీ సహకారము మరియు మీ ప్రార్థనలను మేము ఎంతగానో మెచ్చుకొనుచున్నాము. ఈ విషయములో, మా నెహెమ్యా బైబిల్ కళాశాల గురించి మీకు జ్ఞాపకము చేయుటకు ఇష్టపడుచున్నాము, ఇక్కడ తరగతులు తమిళ్ మరియు హిందీ భాషలలో ప్రస్తుతము నిర్వహించబడుచున్నాయి. మనము నూతన సంవత్సరములో ప్రవేశించుచుండగా, ఇంగ్లీషు భాషలో కూడ తరగతులు జరగాలని మేము ప్రణాళికను కలిగియున్నాము. మేము గౌరవప్రదమైన గుర్తింపు సంస్థనుండి (ఏషియా వేదాంత అసోషియేషన్) గుర్తింపును పొందుటకు చివరి దశలలో ఉన్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call

మేము ఇప్పటికే గుర్తింపు కొరకు రిజిస్టర్డ్ సభ్యత్వమును వారినుండి పొందుకున్నాము. దయచేసి మా సహకారులందరికొరకు ప్రార్థించుము ఏలయనగా వారు ప్రభావవంతముగా నెహెమ్యా బైబిల్ కళాశాలను నడిపించుటకు మరియు దానిని తరువాయి స్థాయికి తీసుకొనిపోవుటకు మాకు సహాయము చేయుచున్నారు.

అంతేకాకుండ, దయచేసి మా పరిచర్యలన్నిటికొరకు నిరంతరము ప్రార్థించుము అనగా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు, 16 భాషలలో మాస పత్రికలు, అనేక భాషలలో సంఘములు, బైబిల్ కోర్ కరస్పాండెన్స్ కోర్సులు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, సువార్త ముద్రణా యంత్రము మరియు పరిచర్యలు.

యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక, యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక. యెహోవా నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక. సంఖ్యాకాండము 6 : 24-26

క్రీస్తుయేసునందు మీ సేవకులు
పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము...

తన ప్రజలకు అది దేవుని వాగ్దానము. ఈ గొప్ప పనిని నిరంతరము కొనసాగించుటకు చేతులను కలుపుదాము!

ఈ సంవత్సరము దయగల దేవుడు ఈ ప్రపంచమును దైవ జ్ఞానము, బుద్ధి, మంచి ఆరోగ్యము, బలము మరియు సమాధానముగల మనస్సుతో ప్రయాణము చేయుటకు మీకు జ్ఞానమును అనుగ్రహించాలని నేను ప్రార్థించుచున్నాను. అన్నిటికిపైన, ఆయన మిమ్ములను తన మేలులతో తృప్తిపరచునుగాక.

బైబిల్ సెలవిచ్చునదేమనగా.....నా జనులు నా ఉపకారములను తెలిసికొని తృప్తినొందుదురు..... యిర్మీయా 31 : 14

గట్టిగా చేపట్టుటకు సంవత్సర ప్రారంభములోనే ఎంతటి చక్కని వాగ్దానము! నా జనులు నా ఉపకారములచేత తృప్తిపొందుదురు. దీని అర్థమేమనగా నేను అసంతృప్తిగాను, కొరతతోను లేక లేమిలోను ఉండను. నా దేవుడు ఈ సంవత్సరము నా అక్కఱన్నిటిని తీర్చును. ఈ సంవత్సరము దేవుని ఉపకారములను అనుభవించు సంవత్సరము మరియు ఆయన అనుగ్రహించు వాటితో తృప్తిపొందు సంవత్సరము. .... తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడ-లేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది- 1 కొరింథీ...2:9. ఈ విధముగా దేవుడు మనలను ఈ సంవత్సరము నడిపింపబోవుచున్నాడు. మీకు ఉత్సాహముగా లేదా? నేను చాలా ఉత్సాహముగా ఉన్నాను ఏలయనగా ఆయన తన వాగ్దానముల విషయములో నమ్మదగినవాడు.

## దేవుని ఉపకారము!

దేవుడు, మన పరలోకపు తండ్రి, అనేక మేలులతో ఇప్పటికే మనలను ఆశీర్వదించాడు. ఏది ఏమైనా, సాతాను మన మనస్సులను మార్చుటకు మరియు మన అవగాహనను వక్రీకరించుటకు ప్రయత్నించును, మన చుట్టు ఉన్న ఆశీర్వాదములను ఉపేక్షించునట్లు చేస్తుంది.

ఏదేను తోట యొక్క ఉదాహరణను పరిశీలిద్దాము. దేవుడు ఆదాము మరియు హవ్వలను ఆశీర్వదించి ఈ విధముగా చెప్పాడు ఆదికాండము 1: 26-28,31.

దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము, వారు ఏలుదురుగాకనియు పలికెను....దేవుడు వారిని ఆశీర్వదించెను, ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి, సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలా మంచిదిగ నుండెను.

అదనముగా, దేవుడు ఆదికాండము 2:17వ వచనములో ఆజ్ఞాపించాడు, అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు, నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.

మనము ప్రతిదానిని ఏలుదుమని దేవుడు ప్రకటించాడు అయితే నేటి ప్రపంచములో, మన చుట్టు ఉన్న సమస్తము అనగా మన ఫోన్లు మరియు సాంకేతిక పరిజ్ఞానము మనమీద అధికారము కలిగియున్నట్లుగా మనము అనేకసార్లు భావిస్తాము.

సాతాను ఏ విధముగా దేవుని మాటలను వక్రీకరించినదో గుర్తించుము.....మీరు చావనే చావరు, ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియును. ఆదికాండము 3 : 4,5.

ఇక్కడ, సాతాను మాటలలో వక్రీకరణను మనము చూస్తాము, మీరు చావనే చావరు అయితే దేవతలవలె ఉందురనియు ప్రలోభపెట్టాడు. దేవుడు అనుగ్రహించువాటికంటే గొప్పవైన మరియు అత్యంత శక్తివంతమైనవాటిని తాను అనుగ్రహిస్తానని సాతాను తన్ను తాను కనబరచుకున్నాడు. ఈ ఎత్తుగడ మనకు తెలిసినదిగా ఎందుకు కనిపిస్తుంది? ఏలయనగా దేవుని మార్గమునుండి ప్రజలను దారి తప్పించుటకు సాతాను అదే సూత్రమును ఉపయోగిస్తుంది. యేసు మనకు అనుగ్రహించు వాటికంటే సాతాను లోకములో ఉన్నవాటిని ప్రధానమైనవిగా, గొప్పవిగా మరియు అత్యంత శక్తివంతమైనవిగా చూపిస్తుంది.

తుదకు, ఆదాము మరియు హవ్వలు దుష్టుని స్వరమును విన్నప్పుడు, వారు వారి జీవితములలో అత్యంత ప్రాముఖ్యమైన దానిని పోగొట్టుకున్నారు.

అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను-అయితే వారు వారి సమాధానము మరియు సంతోషమును పోగొట్టుకున్నారు మరియు దాగుకొన్నారు ( ఆదికాండము 3 : 7-10).

... దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదేను తోటలోనుండి అతని పంపివేసెను. ఆదికాండము 3 : 23 నీ నిమిత్తము నేల శపింపబడియున్నది, ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు.

అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును, పొలములోని పంట తిందువు, నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు. (ఆదికాండము 3 : 17-19).

వారు దేవుని మంచితనమును పొగొట్టు-కున్నారు!!! దేవునితో సహవాసము కలిగి-యుండుటలో ఉన్నటువంటి ఆనందమును పోగొట్టు-కున్నారు.

దేవుని మేలుయొక్క సాక్ష్యము సంతోషము- (అపొస్తలుల కార్యములు 14 : 17).

ఆయన వాటి వాటి కాలములలో పంటలను మరియు ఆకాశమునుండి వర్షమును ఇవ్వడము ద్వార దయను ( మేలును) చూపాడు. ఆయన మీకు సమృద్ధిగా ఆహారమును అనుగ్రహించును మరియు ఆనందముతో మీ హృదయములను నింపును.

మనలో అనేకులు సంతోషము మరియు ఆనందము విషయములో తికమకపడుతు ఉంటాము. కాబట్టి వ్యత్యాసమును కనుగొనుటకు నేను పరిశీలించాను.

- సంతోషము అనేది చిన్న పదము. ఆనందము అనేది పెద్ద పదము
- సంతోషము హృదయములో ఉన్నది. ఆనందము ముఖము మీద ఉంటుంది.
- సంతోషము అనేది ప్రాణమునకు సంబంధించినది. ఆనందము అనేది క్షణమాత్రము ఉంటుంది
- సంతోషము అధిగమిస్తుంది. ఆనందము ప్రతి-స్పందిస్తుంది
- సంతోషము సమాధానమును మరియు తృప్తిని కౌగలించుకుంటుంది, కనుగొనుటకు ఎదురు-చూస్తుంది.
- సంతోషము లోతుగా వెళుతుంది మరియు ప్రవహిస్తుంది, ఆనందము హాలోను హత్తు-కుంటుంది.
- సంతోషము అనునది ఒక అలవాటు మరియు ప్రవర్తన. ఇది ఉద్ధేశపూర్వకమైనది. ఆనందము దాని మార్గములో ఉల్లాసముగా వస్తుంది మరియు పోతుంది.
- సంతోషము అనునది లోతైనది మరియు వాక్యానుసారమైనది. చింతించవద్దు, సంతోషించుము. ఆనందము అనేది ఔషద తైలము, ఆనందముగా ఉండుము.
- సంతోషము అనునది అంతరంగ భావన. ఆనందము అనునది బాహ్యపరముగా తెలియజేయునది.
- సంతోషము కష్టమును మరియు శ్రమలను సహిస్తుంది మరియు అర్థము మరియు ఉద్దేశముతో సంబంధము కలిగియుంటుంది.

ఒక వ్యక్తి ఆనందమును వెంబడించును అయితే సంతోషమును ఎన్నుకొనును.

తరచుగా సమాధానము మరియు సంతోషము చేతిలో చేయిలాగా వెళతాయి. ఎక్కడైతే సమాధానము ఉంటుందో అక్కడ సంతోషము ఉంటుంది, మరియు ఎక్కడ సంతోషము ఉంటుందో అక్కడ సమాధానము ఉంటుంది. అవి కవల సహోదరీమణులలాంటివారు. సంతోషము అనేది దేవుని మేలులలో ఒకటి మరియు సంతోషముతో మన హృదయములను నింపుటచేత తన సంతోషముతో మనలను నింపుదునని ఆయన వాగ్దానము చేశాడు.

నెహెమ్యా 8 : 10 సెలవిచ్చునదేమనగా, యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు.

ఏదిఏమైనా, సాతాను హవ్వతో చేసినట్లుగానే దేవుని యొక్క మంచితనము పట్ల మనకున్న అవగాహనను పాడుచేయుటకు వాడు ప్రయత్నము చేయును. దేవుడు మనకు ఇచ్చుదానికంటే ఎక్కువగా మనము ఆశించునట్లు సాతాను మనలను శోధిస్తాడు, ఈ శోధన మనలను ఈ విధముగా నడిపిస్తుంది.

## 1. అసంతృప్తి!

దేవుడు వారికి వాగ్దానము చేసినదానితో హవ్వ సంతోషపడలేదు. అసంతృప్తి దేవుని యొక్క మంచితనమునకు వ్యతిరేకముగా మొదటి శత్రువు. నేను దానిని కలిగియుండుటకు కోరుకొనుచున్నాను లేక నాకు అధికముగా కావాలి అని చెప్పడము మనకుగా మనము కనుగొనుచున్నామో, అప్పుడు దేవుడు మనకు ఇచ్చిన దానితో సంతృప్తిగా లేమని అర్థము మరియు దేవుడిచ్చిన దానిపట్ల మనము కృతజ్ఞులమై లేము, అయితే మనము సంతృప్తిగా ఉన్నట్లయితే, మనము సంతోషమును అనుభవించుదుము.

రోమా 15 : 13 మనకు జ్ఞాపకము చేయునది ఏమనగా- కాగా మీరు పరిశుద్ధాత్మశక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్త ఆనందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక.

దేవుడు వాగ్దానము చేసినదానికి వ్యతిరేకముగా ఉన్న అసంతృప్తి మన సంతోషమును దొంగిలిస్తుంది. బదులుగా, మనము దేవుని మేలుతో సంతృప్తి పొందుటకు నేర్చుకోవాలి. దేవుడు మనకు ఇచ్చిన వాటితో సంతోషముగా ఉండుటకు మనము నేర్చుకోవాలి మరియు సంవత్సర ప్రారంభములోనే సంతృప్తి మరియు కృతజ్ఞత గల ఆత్మను కలిగియుండుటకు పెంపొందించుకొనుము.

## 2. నిరాశ

మన సంతోషమును తీసివేయుటకు సాతాను ఏదో ఒక దానిని సృష్టిస్తాడు అను మరొక భ్రమనే నిరాశ.

తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL ★ Estd. 1969

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Certificate in Ministry
Diploma in Theology

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జనవరి 19 2024 నుండి ఫిబ్రవరి 18 2024వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

**జనవరి 19.** మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర ఉత్సవములను అర్థవంతముగా మరియు ప్రభావవంతముగా జరుపుకొనుటకు అనుమతించి మరియు బలపరచినందుకు

**జనవరి 20.** మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు అదే విధముగా వారి కుటుంబముల పట్ల దేవుని కృపను బట్టి

**జనవరి 21.** ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల యొక్క మా కాపరులు మరియు సీనియర్ నాయకులను ఆశీర్వదించినందుకు.

**జనవరి 22.** యూత్ మరియు చిల్డ్రన్ కేర్ పరిచర్యకొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు

**జనవరి 23.** మా యూట్యూబ్‌నందు 5 నిమిషముల వర్తమానములు సువార్త విననివారికి చేరులాగున ఆశీర్వదించినందుకు

**జనవరి 24.** సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు కార్యక్రమ-ములన్నిటిని బట్టి

**జనవరి 25.** మా సువార్త ముద్రణా యంత్రములో 16 భాషలలో ముద్రించబడి మిషన్ ఫీల్డులకు పంపించబడుటలో ఆయన ఆశీర్వాదములను బట్టి

**జనవరి 26.** గత నెలలో మా ఆర్థిక మరియు ఆత్మ సంబంధమైన అక్కఱలను తీర్చినందుకు

**జనవరి 27.** మా ఫీల్డ్ మిషనరీలు మరియు వారి కుటుంబములను ఆశీర్వ-దించినందుకు

**జనవరి 28.** పలురకముల పరిచర్యల ద్వార సువార్తను వ్యాపింపజేయడములో మా సీనియర్ పాస్టర్ సమర్పణను బట్టి

**జనవరి 29.** మా ప్రతిధ్వనించుపిలుపు స్టాఫ్ మరియు వారి కుటుంబ సభ్యులను మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదలతో ఆశీర్వదించి-నందుకు

**జనవరి 30.** మా సంఘ కార్యక్రమములన్నిటిలో యౌవనస్థులు ఆసక్తితో పాలుపంపులు పొందునట్లు ఆశీర్వదించినందుకు.

**జనవరి 31.** మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు కుటుంబ-మును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు

**ఫిబ్రవరి 01.** మా భాగస్వాముల యొక్క ప్రార్థన మరియు ఆర్థిక సహకారముతో మమ్ములను ఆశీర్వదించినందుకు

**ఫిబ్రవరి 02.** మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబ సభ్యులంద-రిని ఆశీర్వదించినందుకు

**ఫిబ్రవరి 03.** ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలోని ఆదివారపు కార్యక్రమములలో దేవుని వాక్యపు శక్తిని బట్టి

## ప్రార్థించుటకొరకు విషయాలు

**ఫిబ్రవరి 04.** అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘముల కాపుదల మరియు ఆశీర్వాదము కొరకు

**ఫిబ్రవరి 05.** మా ఆఫీస్ స్టాఫ్ యొక్క మంచి ఆరోగ్యము మరియు ముద్రణా యంత్రము కొరకు

**ఫిబ్రవరి 06.** మా సాయంకాల మరియు రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కాపుదల కొరకు

**ఫిబ్రవరి 07.** మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ నందు అదనపు భాషలలో పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ వర్తమానములు ప్రసార-మవుచున్నందుకు

**ఫిబ్రవరి 08.** మా నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు కోర్సు మెటీరియల్స్‌ను అనువాదము చేయడములో మరియు బోధించడములో పనిచేస్తున్న మా సహకారుల కొరకు

**ఫిబ్రవరి 09.** ఇశ్రాయేలు, పాలస్తీనా, రష్యా మరియు ఉక్రెయిన్‌ల మధ్య సమా-ధానము కొరకు

**ఫిబ్రవరి 10.** నెహెమ్యా బైబిల్ కళాశాల లైబ్రరీ పుస్తకములను కోహా సాఫ్ట్‌వేర్-నందు అప్‌డేట్ చేయు విషయమై

**ఫిబ్రవరి 11.** మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటంబసభ్యులను సమస్త కీడులనుండి కాపాడు విషయమై

**ఫిబ్రవరి 12.** ప్రపంచములో నెలకొన్న ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చు విషయమై

**ఫిబ్రవరి 13.** మిషనరీలకు మరియు దేవుని సేవకులకు వ్యతిరేకముగా జరుగుచున్న హింస నిలిపివేయబడునట్లు

**ఫిబ్రవరి 14.** ప్రపంచములోని స్త్రీలు మరియు పిల్లల క్షేమము కొరకు ప్రార్థించుము.

**ఫిబ్రవరి 15.** మా సీనియర్ పాస్టర్ వ్రాయుచున్న జీవిత చరిత్రను విజయవంత-ముగా ముగించుకొను విషయమై

**ఫిబ్రవరి 16.** ప్రతిధ్వనించు పిలుపు యొక్క యూత్ మరియు ఔట్‌రీచ్ పరిచర్యలకొరకు

**ఫిబ్రవరి 17.** ఈ సంవత్సరము ప్రతిధ్వనించు పిలుపు కొరకు కావలసిన ఆర్థిక నిధులకొరకు

**ఫిబ్రవరి 18.** ప్రపంచములోని అన్ని దేశాలలో కరోనా వైరస్ మరియు నూతన సంక్రమణలు తీసివేయబడునట్లు


4వ పేజి తరువాయి భాగము...

ఒక నిరీక్షణ కలిగియున్నప్పుడు, నిరాశ చెందు అవకాశము ఉన్నది.

మనము ప్రార్థించి మరియు ఆశించిన ప్రకారమే దేవుడు మన ప్రార్థనలకు జవాబును ఇవ్వాలని తరచుగా ఎదురుచూస్తాము. మన కోరికలు నెరవేర్చబడనప్పుడు, మనము నిరాశకు గురియై నిరుత్సాహపడుదుము. మనము ఎదుర్కొను సమస్యలు మరియు సవాళ్లు మనలను ఇంకా క్రిందికి లాగుచున్నప్పుడు నిరాశకు గురి అగుదుము. ఉదాహరణకు, మనము ఒక ఉద్యోగము లేక ప్రమోషన్‌ను కోరుకొనవచ్చును అయితే దానిని మనము సాధించినప్పుడు, అది దాని స్వంత సవాళ్లు మరియు ఒత్తిడివలన వచ్చినదని మనము గ్రహిస్తాము. పని భారము అధికము అవ్వవచ్చును మరియు అది ఎంతమాత్రము మన ప్రారంభ కోరికలను సంతృప్తిపరచకపోవచ్చును, అది ఈ విధముగా ఉంటుందని నేను ఆలోచించాను లేక అది ఈ విధముగా ఉంటుందని నేను కోరుకొన్నాను.

ఒత్తిడితో కూడుకొనిన పరిస్థితులు సాధించబడని కోరికలకు నడిపించును, దు:ఖించుటకు మరియు దానిని గ్రహించకుండ ఫిర్యాదు చేసేటట్లు మనలను నడిపిస్తాయి. ఈ విధానములో, మనము మన సంతోషమును మరియు సమాధానమును పోగొట్టుకుంటాము. నా స్నేహితుడా ఇది దేవుడు తట్టుకోలేనటువంటి విషయము.

ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తును విడిచిపెట్టినప్పుడు దీనిని అనుభవించారు. 430 సంవత్సరాలు ప్రభువుకు మొఱ్ఱపెట్టిన తరువాత, వారు ఆయనచేత పగలు మేఘ స్థంబము మరియు



*A Pillar of Cloud and Fire*

రాత్రి అగ్ని స్థంబముచేత నడిపించబడ్డారు (నిర్గమకాండము 13:21). వారు సంతోషముతో నింపబడ్డారు మరియు ఆయన నామమును స్తుతించుటకు అధ్యాయమంత (15 అధ్యాయము) సమర్పించబడినది. వారు నాట్యము చేశారు, పాడారు, సంతోషించారు మరియు ఉత్సవమును జరుపుకొన్నారు.



*They started to complain*

మీరు దేవునికి దగ్గరగా వచ్చినప్పుడు, సాతాను మీ జీవితములో సవాళ్లను మరియు మలుపులను మీ మార్గములోనికి తీసుకొనివస్తాడు అని జ్ఞాపకము ఉంచుకొనుము.

మూడురోజులు త్రాగడానికి నీళ్లు లేనప్పుడు వారు సవాలును ఎదుర్కొన్నారు (నిర్గమకాండము 15 : 22), మరియు వారు ఫిర్యాదు చేయడానికి ప్రారంభము చేశారు. దాసత్వము, శాపము మరియు బానిసత్వము నుండి బయటకు తీసుకొనివచ్చి వారికి స్వాతంత్ర్యమును ఇచ్చిన దేవుని మంచితనమును వారు మరచిపోయారు. దేవుని మంచితనమును చాలా సుళువుగా మరచిపోవు దురదృష్టమును మనము కలిగియున్నాము మరియు మనము తక్కువ జ్ఞాపకశక్తిని కలిగియున్నాము.



*Twelve wells with seventy palms*

వారు ఫిర్యాదుచేయుటకు ప్రారంభము చేశారు (నిర్గమకాండము 15:24). ఎన్నిసార్లు మనము దేవుని మంచితనమును మరచిపోయి ఫిర్యాదు చేశాము. మూడు రోజులు నీరు వారికి దొరకలేదు మరియు వారి కోరికలు తీర్చబడలేదు ఈ విషయాలు వారికి నిరాశను తీసుకొనివచ్చాయి. నిరాశ మన సంతోషమును మరియు సమాధానమును దొంగిలించివేస్తుంది.

అయితే దేవుని మార్గములు మన ఆలోచనల కన్న ఉన్నతమైనవి మరియు గొప్పవి. వారు ఫిర్యాదు చేసినప్పటికి, దేవుడు వారికి ఒక బావిని కాదు అయితే ఇశ్రాయేలీయులకొరకు 12 బావులను సిద్ధము చేశాడు (నిర్గమకాండము 15:27). ఒక్కొక్క గోత్రమునకు ఒక్కొక్క బావి అని నేను అనుకుంటాను.

తరువాయి భాగము 8వ పేజిలో


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

REACHING NATIONS

మీడియమ్: తమిళ్

ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**Certificate in Ministry**
**Diploma in Theology**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హ ల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
18. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
19. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
20. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
21. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు
23. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
24. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
25. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
26. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
28. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
29. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనింము పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

The Chairman, Nehemiah Bible College,
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |




# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**



## చెన్నై లైట్ హౌస్!

## CHENNAI LIGHT HOUSE!

### మీ జీవితములోని చీకటి త్వరలో ప్రకాశవంతముగా మార్పు చెందును!

అనేక సంవత్సరాల క్రితము, నా పరిచర్యలో అనేకరకాల ఉపద్రవములచేత ఎంతగానో బాధించబడ్డాను. ఆ సమయములో, నా మనస్సులో అనేక ప్రశ్నలను నేను కలిగియుంటిని. లోకములోని ఏ ఇతర మనిషివలె నేను జీవించవలసి ఉండేది మరియు ప్రభువు యొక్క పరిచర్యలో నేను ప్రవేశించకుండ ఉండాల్సినది అని నేను ఆలోచించాను. నేను ఒకవేళ ఆ విధముగా జీవించియున్నట్లయితే, నా జీవితములో సమస్యలను కలుగజేసిన వారికి వ్యతిరేకముగా నా స్వంత మార్గములో మరియు నా స్వంత బలముతో నేను ప్రతీకారము తీర్చుకొనియుండేవాడిని. అంతేకాకుండ, నా ఆర్థిక సమస్యలను పరిష్కరించుటకొరకు నేను తప్పుడు మార్గములను ఎన్నుకొనియుండే-వాడిని. ప్రభువు యొక్క సేవకుడను కావటము అనేది నా స్వంత కోరికనా లేక అది నిజముగా నా జీవితములో దేవుని పిలుపా అని నేను ఆశ్చర్యపోవుదును.

మనస్సులో అటువంటి ఆలోచనలతో, నేను మెరీనా బీచ్ వద్ద చెన్నై లైట్‌హౌస్ వద్ద మోకరించి రాత్రి 10 గంటల సమయములో ప్రార్థనలో పోరాడాను. ఇది 1976వ సంవత్సరములో ఒక రాత్రి చోటుచేసుకొనిన సంఘటన. ఆ కష్ట దినమున నాకు సహకారము అందించుటకు ఎవరు లేకుండిరి. ప్రతి ఒక్కరు నన్ను విడిచిపెట్టారు. నా కన్నులు లైట్ హౌస్‌మీద కేంద్రీకరించబడియుండెను.

సముద్ర తీరముపై-పునకు ఓడలను నడిపించుటకు ప్రత్యేకమైన వేగములో తిరుగుటకు లైట్‌హౌస్ రూపించ-బడినది. తిరుగుచున్న లైట్‌ను గమనిస్తు, నేను గ్రహించినదేమనగా ఆ లైట్ 15 సెకండ్లు ప్రకాశవంత-ముగా ప్రకాశిస్తుంది మరియు తరువాత 10 సెకండ్లు చీకటియై చీకటి లేకుండ ప్రకాశించును.



చీకటి మరియు వెలుగులతో కూడిన లైట్‌ను నేను నిరంతరము గమనిస్తున్నప్పుడు, నేను నూతన అవగాహనను పొందుకొని ప్రోత్సహించబడ్డాను. అదనముగా, నేను స్పష్టముగా దేవుని నుండి ఒక వర్తమానమును పొందుకున్నాను, ఆ వర్తమానమేమనగా, మీ జీవితములోని చీకటి త్వరలో ప్రకాశవంతముగా మార్పుచెందును.

ప్రియమైన చదువరి, మీరు గొప్ప ప్రమాదములో ఉన్నట్లు మీకుగా మీరు కనుగొనుచున్నారా లేక మీరు భయంకరమైన ఉపద్రవమును ఎదుర్కొనుచున్నారా? నిరుత్సాహపడవద్దు! వెలుగు మరియు చీకటి వస్తాయి మరియు పోతాయి. అయితే ప్రభువైన యేసు క్రీస్తు ఎల్లవేళల ఒకే రీతిగా నిలుచును. ఆయన నిన్న నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు. మన పితరులైన అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల దేవుడు మీ చేతిని పట్టుకొని మిమ్ములను కాపాడి మిమ్ములను రక్షించును.

కేవలము ఆయనయందు విశ్వాసముంచుము!!

*******

6వ పేజి తరువాయి భాగము

దేవుడు వారిమధ్య తగాదాలు వచ్చే అవకాశము ఉందని ముందే చూశాడు మరియు నీటిని సమృద్ధిగా అనుగ్రహించాడు కాబట్టి వారు నీటిచేత అక్కడ శిబిరముగా కూడుకొన్నారు.

మనము బైబిలులో చూచినట్లయితే, దేవుని ప్రజలలో గొప్పవారందరు నిరాశల ద్వార వెళ్లినట్లుగా మనము చూస్తాము. అబ్రాహాము, నోవహు, యాకోబు, సమూయేలు, ఏలీ, హన్నా, యిర్మీయా, దావీదు, యోబు, నెహెమ్యా, పేతురు, పౌలు మరియు దేవుని రాజ్యములో అనేకమైన శక్తివంతులు నిరాశలను మరియు విరిగినమనస్సును అనుభవించారు. ఈ శ్రమలద్వారానే వారి యొక్క విశ్వాసము పరీక్షింపబడి మరియు పరిశుద్ధపరచబడి, తుదకు అభివృద్ధి చెందుటకు మరియు దేవునిమీద లోతుగా ఆధారపడుటకు నడిపించినది. అయితే వారి నిరాశలమధ్య, దేవుడు తన ప్రణాళికను నెరవేర్చాడు. ఈ సంవత్సరము ఆయన మీ జీవితములో కూడ అదే విధమైన కార్యమును చేయుటకు సామర్థ్యము కలిగినవాడు. దేవుడు ప్రణాళికను కలిగియున్నాడు మరియు ఆయన మీ నిరాశలు మరియు విరిగిన మనస్సు మధ్యనే దానిని నెరవేరుస్తాడు. మీరు నిరాశను అనుభవించుచున్నారా? మీరు విరిగిన మనస్సును కలిగియున్నారా? విశ్రాంతి నిశ్చయముగా చెప్పబడినది. దేవుడు వెనుక తన పనిని చేయుచున్నాడు. నిరీక్షణను కోల్పోవద్దు. ఆయన నిన్ను తన అరచేతులలో చెక్కుకొన్నాడు మరియు మిమ్ములను మరచిపోడు. ఆయన మీ జీవితములో ప్రారంభము చేసినదానిని కొనసాగించును.

## 3. నిరుత్సాహము!

మన జీవితములలోనుండి దేవుని మేలును దొంగలించుటకు సాతాను ఉపయోగించు మూడవ సాధనము నిరుత్సాహము.

మనము ఈ ఉదాహరణను మార్త మరియు మరియల జీవితములో వారు యేసునకు ఫిర్యాదు చేసినప్పుడు చూడగలము,....ప్రభువా నీవిక్కడ ఉండినయెడల నా సహోదరుడు చావకుండుననెను. యోహాను 11 : 32.



***Martha and Mary complained to Jesus Christ!***

కొన్నిసార్లు మనము కొన్ని నష్టములను అనుభవించుటకు దేవుడు అనుమతిస్తాడు, ఉదాహరణకు ప్రియులను పోగొట్టుకోవడము. మనలో కొందరు దీని ద్వార ఈ సంవత్సరము వెళ్లియుండవచ్చును, మరియు అది మిమ్ములను ఎంతగానో నిరుత్సాహపరచియుండ-వచ్చును. ప్రభువు ఎందుకు జోక్యము చేసుకోలేదు మరియు ఎందుకు మన ప్రార్థనలకు జవాబును ఇవ్వలేదని మనము ప్రశ్నించుదుము. ఏది ఏమైనా, బైబిల్ మనకు జ్ఞాపకము చేయునది ఏమనగా యేసు కన్నీళ్లు విడిచెను. యోహాను 11 : 35. మన బాధను, కన్నీళ్లను మరియు విరిగిన మనస్సును అర్థము చేసుకొను ఒక ప్రధాన యాజకుడిని మనము కలిగియున్నాము.

మన ప్రధాన యాజకుడు మన బలహీనతల-యందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను ఆయన పాపము లేనివాడుగా ఉండెను (హెబ్రీ ... 4 : 15).

మీరు ఏడ్చినప్పుడు యేసు ఏడ్చును, ఆయన అదే బాధను భావించగలడు, మరియు ఆయన మీ శ్రమల మధ్యలో ఉన్నాడు ఏలయనగా అది మీకు విశ్వాసమును కలుగజేస్తుందని ఆయన ఎరుగును. కాబట్టి, నిరుత్సాహపడవద్దు. దేవుడు బేతనియకు తిరిగి వెళ్లుటకు ఆలస్యము చేశాడు ఏలయనగా ఆయన మన విశ్వాసమును బలపరచుటకు కోరుకున్నాడు మరియు మన జీవితములలో దేవుడు కర్తయని చూపించుటకు కోరుకున్నాడు. .... నేనే పునరుత్థానమును జీవమును అని ప్రభువు ప్రకటించాడు... యోహాను 11:25. ఈ సత్యమును ప్రదర్శించుటకు, ఎవరో ఒకరు చనిపోవాలి- ఒక సహోదరుడు, ఒక స్నేహితుడు, ఒక కుమారుడు, ఒక భర్త మరియు ఒక తండ్రి - అప్పుడే ఆయన మనకు పట్టుదలను బోధించగలడు.

బైబిల్ మనలను ఈ విధముగా ప్రోత్సా-హిస్తుంది- నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధమైన శోధనలలో పడునప్పుడు అది మహానందమని యెంచుకొనుడి. (యాకోబు 1 : 2,3) కాబట్టి, మన విశ్వాస విషయములో ఎంతమాత్రము విడిచిపెట్టవద్దు. మనము విడిచిపెట్టువారము కాదు!

ఈ సంవత్సరము, గతములో మీరు ఏదైతే విడిచిపెట్టారో దానిని తిరిగి ప్రారంభించమని దేవుడు మిమ్ములను బలపరచుచున్నాడు. ఇది తిరిగికట్టు సంవత్సరమై యున్నది, కార్యములు పూర్తి కావడము మరియు నెరవేరకుండ విడువబడియుండుట ఎంత-మాత్రము చూడరు.

కాబట్టి, ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మీరు శ్రమలను మరియు నిరాశలను ఎదుర్కొన్నప్పుడు, బాధ మీరు సమాధాన-మును మరియు సంతోషమును తీసివేసినప్పుడు మరియు ప్రణాళిక ప్రకారముగా పనులు జరుగనప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. దీనినే బైబిల్ మనకు బోధిస్తుంది. మనతో పాటు వీటన్నిటిలో పాలుపుచ్చుకొను ప్రధానయాజకుడిని మనము కలిగియున్నాము. అగ్నిలో మనతో పాటు నిలిచియున్న వ్యక్తిని మీ ప్రక్క మరియు నా ప్రక్క మనము కలిగియున్నాము. దేవుని మంచితనము వీటన్నిటి మధ్యలో సమాధానమును మరియు సంతోషమును తీసికొనివచ్చును ఏలయనగా ఆయన సమాధాన అధిపతి.

మీరు ఒంటరివారు కారు, మరియు మీరు ఒక్కరే దానిని ఎదుర్కొనవలసిన అవసరత లేదు.

విడిచిపెట్టవద్దు, పట్టుదలతో ఉండుము మరియు మీరు ఏ విషయములో పడిపోయారో అక్కడనే తిరిగి లేవుము.

సాతాను మీకు అబద్ధములను చెప్పును, అయితే వినవద్దు. దేవుడు ఎరుగును మరియు ఆయన అనుమతించును!

*******


# URGENT NEED

## VICE PRINCIPAL for

**ST. PAUL'S MATRICULATION SCHOOL, Vijayanagaram, Medavakkam, Chennai - 100.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christian.

Apply to :
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858



# అత్యవసరము

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు మేము దాదాపు 1,000 హిందీ క్రైస్తవ పుస్తకములను అక్కఱ కలిగియున్నాము. వేదాంతపరమైన హిందీ పుస్తకములను సంపాదించుకొను మార్గము ఏదైనా ఉన్నట్లయితే దయచేసి మాకు తెలియజేయుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91-98412 71858



# కావలయును

ప్రతిధ్వనించుపిలుపుయొక్క నెహెమ్యా బైబిల్ కళాశాల (చెన్నై) కొరకు
(ఎ టి ఎ అభ్యర్థి)

1. డీన్ ( రెసిడెన్షియల్):
   యమ్.డివ్ లేక యమ్. టి. హెచ్ డిగ్రీ మరియు అనుభవము కలిగిన హిందీ వేదాంతి.
2. వైస్ ప్రిన్సిపాల్:
   ఇంగ్లీషు లేక తమిళ్ లేక హిందీ భాషలలో యమ్.డివ్ లేక యమ్. టి. హెచ్ డిగ్రీ మరియు అనుభవము కలిగిన వేదాంతి.
3. కో- ఆర్డినేటర్ :
   ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ భాషలలో కంప్యూటర్ మరియు టైపింగ్ జ్ఞానము కలిగినవారు

ఈ క్రింది వాటికి అర్హత కలిగిన అభ్యర్థులు బయోడేటాను పంపివచ్చును:
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98410 71858



# గ్రంథాలయ పుస్తకములు కావలయును

మేము తమిళము, ఆంగ్ల మరియు హిందీ పుస్తకములను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలలో ఉన్న గ్రంథాలయ-ముల కొరకు అక్కఱ కలిగియున్నాము. మీయొద్ద పాత లేక నూతన పుస్తకములు సరియైన స్థితిలో ఉన్నట్లయితే మరియు మీరు మాకు ఇచ్చుటకు ఇష్టముగా ఉన్నట్లయితే, దయచేసి మమ్ములను సంప్రదించుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91-98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

***2. Bank : ICICI Bank***

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

***3. Bank : State Bank of India***

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JANUARY, 2024
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**